

కూరెల్లలో చిన్నారిని ఎత్తుకున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



తంగళ్లపల్లిలో హాజరైన భారీ జనం

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్
- షేర్‌అలీ నగర్‌లో ఏకగ్రీవ మద్దతు తెలిపిన గ్రామస్తులు
- ప్రచారానికి పోటెత్తిన జనం

కోహెడ, నవంబర్ 24 : మండలంలో చేసిన అభివృద్ధి పనులను చూసి మరోసారి ఆశీర్వదించాలని హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ కోరారు. శుక్రవారం మండలంలోని తంగళ్లపల్లి కూరెల్ల, ధర్మసాగర్‌పల్లి, వెంకటేశ్వర్లపల్లి గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించి మాట్లాడారు. మండలంలో రూ.62కోట్లతో 8 చెక్‌డ్యామ్‌లు నిర్మించినట్లు తెలిపారు. శనిగరం ప్రాజెక్టుకు రూ.23 కోట్లు, సింగరాయ ప్రాజెక్టుకు రూ.5కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అభివృద్ధి పనులు చేసిన తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. వెంకటేశ్వర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని షేర్ అలీనగర్ గ్రామస్తులు ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించారు. కార్యక్రమాలలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, ఎంపీపీ కొక్కుల కీర్తి , జడ్పీటీసీ నాగరాజు శ్యామల, ప్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, ఏఎంసీ చైర్మన్ నాగరాజు జ్యోతి, సీనియర్ నాయకులు కర్ర రవీందర్, తిప్పారపు శ్రీకాంత్, తైదల రవీందర్, గాజుల రమేశ్, అబ్దుల్ రహీం, కోహెడ పరశురాములు, లోనె స్వరూప, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, కోనె శేఖర్, అబ్దుల్ ఖదీర్, గవ్వ వంశీధర్‌రెడ్డి, జాలిగాం శంకర్ పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలి

- సేవాలాల్ మహరాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- ఆలిండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర నాయకుడు తిరుపతినాయక్



అక్కన్నపేట మండలం కట్కూరు పరిధిలోని దాసుతండాలో గిరిజన మహిళలతో మాట్లాడుతున్న తిరుపతినాయక్

హుస్నాబాద్, నవంబర్ 24 : గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ చిత్రపటాన్ని అవమానపర్చిన రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌కు గిరిజనులు తగిన గుణపాఠం చెప్పాలని ఆలిండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర నాయకుడు గుగులోత్ తిరుపతినాయక్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని పలు గిరిజనతండాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల నారాయణఖేడ్‌లో జరిగిన బహిరంగసభలో గిరిజన నాయకుడు సంత్ సేవాలాల్ మహరాజ్ చిత్రపటాన్ని బహూకరించేందుకు రాగా, ఎడమచేతితో చిత్రపటాన్ని విసిరికొట్టిన రేవంత్‌రెడ్డి గిరిజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారన్నారు. అంతకుముందు ఓ సభలో గిరిజనులు సారా ప్యాకెట్‌కు, వెయ్యి రూపాయలకు ఓటు వేస్తారని హేళనగా మాట్లాడాడని తెలిపారు. రేవంత్‌రెడ్డి తన అహంకారంతో గిరిజన బంజారా జాతిని అవమానపరుస్తున్నందున గిరిజనులంతా తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఏర్పడ్డాక గిరిజనులకు ప్రత్యేక గౌరవం ఇచ్చి సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ, గిరిజన సంఘాల నాయకులు రామచంద్రనాయక్, గుగులోత్ రాజునాయక్, మాలోత్ సత్యంనాయక్, భూక్యా కృష్ణనాయక్, మాలోత్ మోహన్‌నాయక్, జవహర్‌నాయక్, లాలూనాయక్ పాల్గొన్నారు.

# ప్రియాంకగాంధీవి అవగాహన లేని వ్యాఖ్యలు

- హుస్నాబాద్ అభివృద్ధిపై మాట్లాడడం హాస్యాస్పదం
- ఎలక్షన్ టూరిస్టు పొన్నం ప్రభాకర్ ఓటమి.. ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ హ్యాట్రిక్ విజయం ఖాయం
- నేషనల్ లేబర్ కోఆపరేటివ్ ఫెడరేషన్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి




హుస్నాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యలక్ష్మి

హుస్నాబాద్, నవంబర్ 24 : కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకగాంధీ హుస్నాబాద్ సభలో అవగాహన లేని వ్యాఖ్యలు చేశారని నేషనల్ లేబర్ కోఆపరేటివ్ ఫెడరేషన్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి ఆరోపించారు. శుక్రవారం సాయంత్రం హుస్నాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ అధికార ప్రతినిధులు లింగాల సాయన్న, గద్దల రమేశ్‌తో కలిసి ఆమె మాట్లాడారు. జాతీయ నాయకురాలై ఉండి హుస్నాబాద్ అభివృద్ధిపై మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్టును చదివి హుస్నాబాద్‌ను అభివృద్ధి చేస్తామనడం ఆమె స్థాయిని దిగజార్చిందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో రూ.9 వేల కోట్ల అభివృద్ధి జరిగితే ఇక్కడ ఏ అభివృద్ధి జరగలేదనడం సరికాదన్నారు. కర్ణాటకలో అమలు కాని ఆరు గ్యారెంటీలు ఇక్కడ అమలు చేస్తామంటే ప్రజలు నమ్ముతారా అని ప్రశ్నించారు. హుస్నాబాద్ ప్రజలను మోసం చేసేందుకు కుట్రలు చేస్తున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఓటమి ఖాయమన్నారు. ప్రజల గుండెల్లో ఉన్న సతీశ్‌కుమార్ హ్యాట్రిక్ విజయం తథ్యమన్నారు. హుస్నాబాద్‌లో జరిగిన ప్రియాంక గాంధీ సభ అట్టర్ ఫ్లాప్ కావడం కాంగ్రెస్ పతనానికి నిదర్శనమన్నారు. సమావేశంలో గుడాటిపల్లి ఎంపీటీసీ రవి, బీఆర్ఎస్ నాయకులు విజయభాస్కర్, వినోద్ పాల్గొన్నారు.



ఉమ్మాపూర్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిని

## బీఆర్ఎస్‌తోనే హుస్నాబాద్ అభివృద్ధి

హుస్నాబాద్ రూరల్, నవంబర్ 24 : బీఆర్ఎస్‌తోనే హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజని అన్నారు. శుక్రవారం మండలంలోని ఉమ్మాపూర్‌లో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ నాయకుల అబద్ధపు మాటలు నమ్మొద్దన్నారు. ముచ్చటగా మూడోసారి కారు గుర్తుకే ఓటు వేసి ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్‌ను గెలిపించాలన్నారు.

## కేసీఆర్ పాలనలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు



15వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న


హుస్నాబాద్ టౌన్, నవంబర్ 24: సీఎం కేసీఆర్‌తోనే ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందాయని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో శుక్రవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 12,13వ వార్డుల్లో శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు కౌన్సిలర్లు గూళ్ల రాజు, బొల్లి కల్పన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కౌన్సిలర్లు బోజు రమాదేవి, గూళ్ల రాజు, జనగామ రత్నమాల, మిర్యాల రమేశ్, వాల సుప్రజ, కోఆప్షన్ సభ్యుడు ఎండీ అయూబ్, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

అక్కన్నపేట, నవంబర్ 24 : ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో మూడోసారి గెలిపించాలని జడ్పీటీసీ భూక్యా మంగ కోరారు. శుక్రవారం మండలంలోని మైసమ్మవాగుతండా, బండమీదితండా, రంగన్నకుంట, కేశనాయక్‌తండా, చెరువుముందుతండా, గొల్లపల్లిలో ఆమె ఎన్నికల ప్రచారాన్ని స్థానిక ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మచ్చలేని నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు వెల్ది శోభారాణి, ఏలేటి నిర్మల, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఉన్నారు.

## సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

ఎల్కతుర్తి, నవంబర్ 24: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌ను మళ్లీ భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ సతీమణి మాధవి కోరారు. ఈ మేరకు ఆమె శుక్రవారం ఎల్కతుర్తిలో ఇంటింటా ప్రచారం చేశారు. బ్యాలెట్ నమూనాను చూపుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆమె వెంట ఎంపీపీ మేకల స్వప్న, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేశ్, రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ పోరెడ్డి రవీందర్‌రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ ఎల్తూరి స్వామి, సొసైటీ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, సర్పంచ్ కొమ్మిడి నిరంజన్‌రెడ్డి, ఎంపీటీసీ కడారి రాజు, మాజీ ఎంపీపీ తంగెడ శాలిని, మాజీ జడ్పీటీసీ శ్రీపతి రమ, నాయకులు వెంకటేశ్‌యాదవ్, సూరయ్య, లావణ్య, విజయ, మేరి, శ్రీకాంత్‌యాదవ్, కోరె రాజ్‌కుమార్, రజినీకాంత్, కార్తీక్, ప్రమోద్, ప్రశాంత్, రాజిరెడ్డి పాల్గొన్నారు.



ఎల్కతుర్తిలో ప్రచారం చేస్తున్న వినోద్‌కుమార్ సతీమణి మాధవి